# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):*

జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

**ప్రజాజ్యోతి**

ప్రతి అక్షరం ప్రజల కోసం



**భద్రాద్రి కొత్తగూడెం**

శుక్రవారం | 20 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

# మైక్రో... మాఫియా

2 లో..



మైక్రో ఫైనాన్స్ మాఫియా ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. నిరుపేదల అవసరాలను ఆసరాగా తీసుకుంటూ అడ్డగోలు దోపిడీ దందాకు ఎగబడుతున్నారు. అడిగిన వెంటనే రుణాలు ఇస్తు ఆపై బలవంతపు వసూళ్లకు దిగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాలనే టార్గెట్ చేస్తూ వడ్డీ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. మైక్రోఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు అప్పులు ఇస్తూ వడ్డీలపై వడ్డీలు వేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.

◆ భద్రాచలం టౌన్, ప్రజాజ్యోతి

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- స్పష్టమైన లక్ష్యంతో చదువుతోపాటు క్రీడలకు సమప్రాధాన్యత ఇస్తున్నాం
- సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ బి సక్రు నాయక్
- అంగ రంగ వైభవంగా స్టేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం
- దేశభక్తిని పురికొల్పిన కలర్ పార్టీ మార్చ్ పాస్ట్
- ఒళ్ళు గగుర్పోడ్చేలా విద్యార్థుల క్రీడా విన్యాసాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- పాల్వంచ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో ఉత్తేజకరంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు



2 లో...

# కేటీఆర్ పై కేసు నమోదు హేయమైన చర్య

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది

బి ఆర్ ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి



*పాల్వంచ, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)*

గత ఎన్నికల్లో ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేక ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని పక్క దారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెర లేపారని ఇందులో భాగంగానే బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పై అక్రమ కేసులకు తెర లేపారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో

మిగతా 7 లో...



# సర్వం... కల్తీమయం...

- నాణ్యత లేని వస్తువులతో కాక రేపుతున్న ధరలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తులు
- నాణ్యత లేని నిత్యవసర వస్తువులు
- విషతుల్యంవుతున్న నిత్యవసర వస్తువులు
- పెరిగిన ధరలు హోటల్ కల్చర్ తో కల్తీ నూనెలు

*అశ్వాపురం, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి*

అశ్వాపురం మండల పరిధిలో కల్తీ తిండితో ఆగమవుతున్న ప్రజలు బియ్యం పిండికి రంగు కలిపితే పసుపు, పాలపొడి తో నీళ్లు కలిపితే చిక్కటి పాలు, అరటి కాడతో వెల్లుల్లి పేస్టు, రసాయనాలు రుద్దితే నిగనిగలాడే పండ్లు, అయితే కల్తీ నూనెతో నూడిల్స్ బిర్యానీ సెంటర్స్ ఇలా చెప్పుకుంటే ఇంకెన్నో దీనివలన మన టెక్నాలజీ కాలంలో మూడవ తరగతి కుర్రాడికి కళ్ళ జోడు, పదవ తరగతి తెల్ల వెంట్రుకలు రావడం 40 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులు రావడం దీని కారణం మన తినే కల్తీ తింటే మన తాతల కాలంలో పంట పండించుకుని తిండి తినేవారు, వాళ్ల పనులు వాళ్లే చేసుకునేవారు. 80 సంవత్సరాలు వచ్చినా మోకాలు నొప్పులు అన్నమాట లేకుంటే పోయేదంట వాళ్ళు అలా ఉండడానికి

మిగతా 2 లో...

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



(మొదటి పేజీ తరువాయి...)

పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారికి సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పనిచేసే ట్రాఫిక్ కానిస్టేబుల్ మైకులు, కూలింగ్ హెల్మెట్లు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఇల్లందు క్రాస్ రోడ్ లో లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ కాశయ్య, నేషనల్ హైవేస్ ఈఈ యుగంధర్, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం, డి సి హెచ్ ఎస్ రవిబాబు, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో.. మాఫియా

*భద్రాచలం టౌన్, డిసెంబరు 19(ప్రజాజ్యోతి ):*

భద్రాచలం మన్యంలోని మండలాలైనా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం దందా కొనసాగుతోంది. అయినా అధికారులు అక్రమ దందాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. వడ్డీ వ్యాపారుల ఉచ్చులో చిక్కుకుని ఎన్నో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని వారిపై దాడులకు సైతం వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తునే ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్న అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. భద్రాచలం డివిజన్ తో పాటు మండల కేంద్రాలాల్లో చిన్న రూములను అద్దెకు తీసుకుంటూ డివిజన్ వ్యాప్తంగా తమ దందాను విస్తరింప చేసుకుంటున్నారు.

### అడ్డగోలుగా దోపిడీ

అమాయక నిరుపేదల అవసరాలను అసరాగా చేసుకుంటున్న ఫైనాన్స్ సిబ్బంది వాయిదాల పద్ధతిలో అప్పులు చెల్లించాలంటూ అధిక వడ్డీలను వసూళ్లు చేస్తున్నారు. ఎక్కువగా దిన సరి కూలీలు, నిరక్షరాస్యులే కావడంతో సిబ్బంది చెప్పిందే లెక్కాగా మారింది. రుణాలు ఇచ్చే సమయంలో ఇన్సూరెన్స్, డాక్యుమెంట్ చార్జీల పేరిట అదనపు వసూళ్లకు ఎపాల్పడుతున్నారు. పట్టణం, గ్రామాలు అనే తేడా లేకుండా పడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. నూటికి 5 నుంచి 15 శాతం వరకు వడ్డీతో అప్పులు ఇస్తూ బలవంతపు వసూళ్లకు ఎగబడుతున్నారు. అత్యవసర సమయంలోనైతే 20 శాతం వరకు వడ్డీకి అప్పులు ఇస్తునట్లు తెలుస్తుంది. గ్రామాల్లో కొంత మంది మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేస్తున్నారు. ఒక్కో గ్రూపనకు రూ.2 వేల నుంచి రూ. వేల వరకు అదనంగా దండుకుంటున్నారు. ఏజెంట్లు చెప్పే మాయమాటలకు అమాయక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏదైనా ఒక నెల వాయిదా చెల్లించక పోతే వడ్డీపై వడ్డీలు వేస్తూ అధికంగా వసూలు చేస్తున్నారు. ఇంట్లో ఎవరైనా అనారోగ్య బారిన పడి చనిపోయిన వడ్డీ మాత్రం చెల్లించాల్సిందేనంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కొన్ని సందర్భాల్లో వాయిదాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. అసలే గ్రామాల్లో నీతి నిజాయితీ, పరువు ప్రతిష్టలకు పోతున్న అమాయక ప్రజలు ఆర్థిక ఇబ్బందులతోనే ఉసురు తీసుకుంటున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి.

### కట్టడి చర్యలు కరువు

మారుమూల గ్రామాల్లో విచ్చలవిడి గా సాగుతున్న మైక్రో ఫైనాన్స్లపై నిఘా కరువవుతుందన్న ఫిర్యాదులు వస్తున్నాయి. గ్రామాల్లో తరచుగా ఫైనాన్స్ సిబ్బందికి అమాయక ప్రజల మధ్య ఘర్షణలు జరుగుతున్న బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఎలాంటి పెట్టుబడి, ఖర్చు లేకుండా తేలికగానే వ స్తున్న అప్పులకు అలవాటు పడిన కొందరు మైక్రోఫైనాన్స్ మాఫియా మాయలో పడి తీవ్రంగా నష్టపోతున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. డెయిలీ, వీక్లీ, మంత్లీ పేరిట అప్పులు ఇస్తూ వాయిదాల పద్ధతిలో వసూళ్లు చేస్తున్నారు. తెల్లవారు జామున సాయంత్రం వేళల్లో ఇంటికి వచ్చి వడ్డీ, అసలుతో సహా వాయిదాలను చెల్లించాలని ముక్కు పిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఇదంతా బహిరంగం గానే జరుగుతుంది. మైక్రో ఫైనాన్స్ వడ్డీ వ్యాపారుల ఆగడాలను తట్టుకోలేక చిరు వ్యాపారులు, అమాయక కూలీలు, గిరిజనులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లోకి చొరబడి వాయిదాలు చెల్లించాలంటూ బలవంతానికి దిగుతున్నారు.. మైక్రోఫైనాన్స్ రుణాలపై ఏమాత్రం అవగాహన లేని అమాయక నిరుపేదలు అప్పులు చెల్లించేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చేసిన కష్టమంతా ఫైనాన్స్ వాయిదాలు, వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు.

## సర్వం... కల్తీమయం

(మొదటి పేజీ తరువాయి...)

కారణం నాణ్యత మైన వస్తువులను వాడేవారు. నాణ్యతమైన తిండి తినేవారు. అందువల్ల వాళ్లు ఆరోగ్యంగా ఉండేవారు. ఈ కాలంలో మనం తింటున్న ఉప్పు, కారం, పసుపు, పాలల్లో కల్తీ నిత్యవసర వస్తువులు అన్నిటిలో కల్తీ, మార్కెట్లో ధరలు పెరగడం వల్ల కల్తీ నిత్యవసర వస్తువులు మార్కెట్లోకి తెచ్చి తక్కువ ధరకే విక్రయించడం వల్ల అమాయకమైన ప్రజలు వ్యాపారుల మాయలో పడి తక్కువ ధరకు వస్తుందని కల్తీ వస్తువులను కొనుక్కొని తినడం వలన వాళ్ల ఆరోగ్యాలకు వాళ్లే కురివి పెట్టుకుంటున్నారు. దీనికి కారణం కల్తీ కొందరు వ్యాపారులు ధనార్జన ధ్యేయంగా నాణ్యత లేని వస్తువులకు నాణ్యత వస్తువులకు తేడా లేకుండా ప్యాకింగ్ లో పెట్టి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని విక్రయిస్తున్నారు. ప్రతి ఒక్క నిత్యం అవసరం వస్తువులలో నాణ్యత లేకుండా విక్రయించడం వలన ప్రజలు కొత్త కొత్త రోగాల బారిన పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల అమాయకత్వం ఆసరా చేసుకుని వ్యాపారులు కల్తీ వస్తువులను విక్రయిస్తున్నారు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు నమూనాలు సేకరించి నమూనాలు తీయాలి. టీ పొడి నుంచి పాల వరకు ప్రతి ఒక్కదాని మీద ప్రమాణాలు సేకరించి తనిఖీ చేపట్టాలి. నెలకు ఒకసారి 8 నుంచి 12 నమూనాలు సేకరించి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ బోటరికి కి పంపించాలి. అక్కడ నుంచి వచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. మండలంలో కానీ లేదా నియోజకవర్గంలో గాని ఇప్పటివరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు వచ్చిన దాఖలు లేవు. ఒకవేళ నమూనాలు సేకరించినా ఫలితాలు వచ్చేసరికి కేసు నీరుగారిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్తీ నిత్యావసరాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలి




*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి ):*

విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకుంటూ క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని చాటాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ, పాల్వంచ లో 10వ రాష్ట్రస్థాయి క్రీడపోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్, జ్యోతిబాపూలే తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకం, సంక్షేమ గురుకులాల పతాకం, ఒలంపిక్ పతాకాలను కలెక్టర్ జితేష్ వి. పాటిల్, గురుకులాల జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్, జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణిలు వరుసగా ఆవిష్కరించారు. అనంతరం స్టేట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు. స్పోర్ట్స్ మీట్ ఓవరాల్ ఇంచార్జ్ సట్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె వాసు ఆధ్వర్యంలో కొనసాగిన విద్యార్థుల మార్చిఫాస్ట్ విన్యాసాలు వీక్షకులను మంత్రముగ్ధులను




చేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అంతర్జాతీయ, జాతీయస్థాయిలో ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడంలో సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శనీయమన్నారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ అంతర్జాతీయ వేదికల మీద ప్రతిభ చూపడం వీరి కృషికి నిదర్శనం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చురుకుదనం కలుగుతుందని ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఇంత పెద్ద మొత్తంలో పండగ వాతావరణంలా పాల్వంచ బాలుర గురుకులం ఆవరణ తయారు కావడానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కాలకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఇంత గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి క్రీడాకారులకు తనవంతు సపోర్ట్ ఇస్తామన్నారు.

### - చదువుతోపాటు క్రీడలకు సమప్రాయాన్నిత ఇస్తున్నాం : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ బి. సక్రు నాయక్

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ బి. సక్రు నాయక్ అన్నారు. స్టేట్ స్పోర్ట్స్ మీట్ – 2024ను చక్కటి వాతావరణం లో నిర్వహిస్తున్న సంబంధిత అధికారులందరిని అభినందించారు. సంక్షేమ గురుకులాలు స్పష్టమైన లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేకమైన క్రీడా నిపుణులతో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో దాగిన క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా ప్రత్యేక శిక్షణ ద్వారా వారిని అంతర్జాతీయ వేదికలకు పరిచయం చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తీసుకొస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలల స్థాయిలో, జోనల్ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో క్రీడలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను సొసైటీ లీగ్ క్రీడా పోటీలకు పంపిస్తున్నామన్నారు. అందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఒలింపిక్స్ లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. అదేవిధంగా పాల్వంచ ఆర్ట్ టీచర్ ఎం సుభాష్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఆర్ట్ గ్యాలరీ, ఫోటో గ్యాలరీ అందరి ఆలోచింపజేసింది. తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్ లు(కాలేశ్వరం జోన్, బాసర జోన్, రాజన్న సిరిసిల్ల జోన్, భద్రాద్రి జోన్, యాదాద్రి జోన్, చార్మినార్ జోన్, జోగులాంబ జోన్,) నుండి మొత్తం 1358 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదే విధంగా డాక్టర్ మధుబాబు, డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో క్రీడల్లో గాయపడిన క్రీడాకారులకు ప్రథమ చికిత్స చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం తమ సేవలను కొనసాగించింది. మూడు రోజులపాటు అండర్ 14 అండర్ 17 మరియు అండర్ 19 విభాగాల్లో జరగనున్న

### - క్రీడ అంశాలు ఇవే :

ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, టెన్నికాయిట్, చదరంగం, క్యారమ్స్,

### - అథ్లెటిక్స్ అంశాలు ఇవే :

100 మీటర్స్, 200 మీటర్స్ ,400 మీటర్స్ ,800 మీటర్స్ ,1500 మీటర్స్, 5కె, లాంగ్ జంప్, హై జంప్ ,షాట్ పుట్, డిస్కస్ త్రో, 4x 100 మీటర్స్ రిలే.

ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ జి.వివేక్, ఎంపీడీవో బి నారాయణ, మల్టీ జోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, భద్రాద్రి జోన్ జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి, 3వ జోన్ జోనల్ ఆఫీసర్ కె. ప్రత్యూష, స్థానిక పాల్వంచ గురుకుల ప్రిన్సిపల్ పి.వి.ఎన్. పాపారావు, సీనియర్ ప్రిన్సిపల్స్ డా. కన్నెకంటి వెంకటేశ్వర్లు, ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి, సీనియర్ ప్రిన్సిపల్స్ ఎస్పీ రాజు, నాగేశ్వరరావు, ఎం స్వరూప, తుమ్మల విజయదుర్గ, చావ జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**పాల్వంచ,డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):**



సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ప్రజా శాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేఏ పాల్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. మద్దతు ప్రకటించిన రమేష్ రాథోడ్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష విద్యలు నిర్వహిస్తున్న సమ్మెకు విచ్చేసి ఈ సందర్భంగా ప్రసంగించారు. తమ్ముడు రేవంత్ ఈ చిరు ద్యోగులు పడుతున్న బాధలు నీకు కనబడట్లేదా వెంటనే వీరిని రెగ్యులర్ చేయాలని నీకు ఈరోజు నుంచి సరిగ్గా 30 రోజుల పాటు సమయం ఇస్తున్నానని జనవరి 2వ తేదీ నాటికి వీరిని రెగ్యులర్ చేసి ముఖ్యమంత్రి పదవిలో ఉంటావో లేక తప్పించి వేరే వారిని పెట్టమంటావో నువ్వే డిసైడ్ చేసుకోవాలని ఒక వేళ 30 రోజులలో రెగ్యులర్ చేయకపోతే జమిలి ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే వీరిని రెగ్యులర్ చేస్తామని తెలియజేశారు. అనంతరం గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీస్ రెగ్యులర్ చేయాలనీ కోరారు, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలనీ కోరారు, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిటిఏ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది, జిల్లా అధ్యక్షులు లాల్ సింగ్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రాష్ట్ర బాధ్యులు దస్తగిరి మరియు జిటిఏ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టి జీ టి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర నాయకులు బానోత్ రాములునాయక్ ,బాలకృష్ణ సపవట్, రత్నాకర్, మోతిలాల్ పాల్గొన్నారు.కార్యక్రమం లో అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, చందు, మహిళా అధ్యక్షురాలు తులసి,నాయకులు పార్వతి, సిద్ధయ్య, సురేష్,అర్జున్.దేవి మాలోత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం బెల్ట్ షాపులు తొలగించాలి-సేవాలాల్ మహిళా సేన డిమాండ్

**పాల్వంచ,డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):**



ఈరోజు పాల్వంచ మండల కేంద్రంలో సేవాలాల్ మహిళా సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మహిళా సేన రాష్ట్ర నాయకురాలు మాలోత్ ఘంసి బాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్రంగా మద్యం అధిక ధరలు అమ్ముతూ ప్రతి గిరిజన తండాలలో, గూడాలలో విపరీతంగా మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల వెలిసేయని, ఏజెన్సీలో గిరిజనుల చట్టాలను విరుద్ధంగా మద్యం మరియు ప్రైవేటు ఫైనాన్స్ తో గిరి జనాన్ని రక్తమును పిండి సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు, ఇంత జరుగుతున్న ,ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పరోక్షంగా ఎక్సేంజ్ శాఖ సహకరిస్తుందని మండిపడ్డారు, తక్షణమే ఎక్సైజ్ శాఖ వారు ఆక్రమ మద్యం అధిక ధరలు మరియు బెల్టు షాపులపై చర్యలు తీసుకోకపోతే త్వరలోనే మహిళా సేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కార్యచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ పాల్వంచ మండల అధ్యక్షులు జరపల పరమేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి యోగి నాయక్, మహిళా సేన జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతీ బాయి, పాల్వంచ మండల అధ్యక్షురాలు నందిని బాయి,మండల ప్రధాన కార్యదర్శి చంద్రకళబాయి,నిర్మల బాయి, బుజ్జి బాయి,రాంబాయి, శారద బాయి,తదితరులు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మహిళా సేన నాయకురాలు పాల్గొన్నారు

# సిహెచ్పిలో రక్షణ బృందం పర్యటన

**ఇల్లందు, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:**




సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఈనెల 19నుండి 21వరకు నిర్వహించనున్న 55వ వార్షిక రక్షణ భద్రత పక్షోత్సవాలలో భాగంగా గురువారం సిహెచ్పిలో రక్షణ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జియం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ పనిలో ప్రతి రోజూ అప్రమత్తతతో ఉంటూ రక్షణతో కూడిన అధిక బొగ్గు రవాణా చేయాలని, సిహెచ్పిలో ఇప్పటివరకు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని 'o' ఆక్సిడెంట్ మైన్ గా నమోదైందన్నారు. బొగ్గు రవాణా సైతం ఏరియా ప్రదమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం రక్షణబృందం చీఫ్ గెస్ట్ దిలిప్ కుమార్ డిడియంఎస్ కన్వినర్ యం. తిరుమలరావు, జియం, సిహెచ్పి ఇ అండ్ యంలు మాట్లాడుతూ రక్షణ సూత్రాలు ఎల్లపుడు పని, మది, బొగ్గు రవాణాలో ముందుఉండాలని, రక్షణతో బొగ్గు రవాణాలో చేసినందుకు ఉద్యోగులను అబినందించారు. ఈ సిహెచ్పి అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. అనంతరం రక్షణ బృందం సభ్యులు సిహెచ్పిలోని పని ప్రదేశాలను పరిశీలించారు. ఉద్యోగులందరూ రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, సిఎచ్పి రాజు డిజియం, ఇ అండ్ యం జే.క్రిష్టఫర్, డా. మల్లారెడ్డి వి.మహేంద్ర నాథ్, బి.హనుమాన్ గౌడ్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య mసంఘ నాయకులు మహబూబ్, అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు

**ఇల్లందు, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:**




ఇల్లందు మున్సిపాలిటీకి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. 2021 సంవత్సరం నుండి 2024సంవత్సరంవరకు సాలిడ్‌వేస్ట్‌మేనేజ్మెంట్ క్యాటగిరిలో జాతీయ స్థాయి అవార్డుకు ఇల్లందు మున్సిపాలిటీ ఎంపికైంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్షన్ ప్లానింగ్ ఈవెంట్ నందు దేశంలోని 4,633 మున్సిపాలిటీలు పోటీ పడగా అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 100 మున్సిపాలిటీను కేంద్రం ఎంపిక చేసింది. ఎంపిక చేసిన మున్సిపాలిటీలలో ఇల్లందు మున్సిపాలిటీ ఉండడం చాలా గర్వకారణమని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గురువారం కేంద్రమంత్రి చేతుల మీదుగా ఇల్లందు మున్సిపాలిటీ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్,




మేనేజర్ అంకు షావలి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి ఇల్లందు మున్సిపాలిటీ నందు ఏవిధంగా కార్యచరణ రూపొందించి చేస్తున్నామనే అంశాలను కేంద్ర ప్రభుత్వానికి వివరించిన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# 6 లీటర్ల గుడుంబా పట్టివేత

**★ పలు గ్రామంల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం దాడులు**

**టేకులపల్లి,డిసెంబర్ 19,ప్రజాజ్యోతి:**

మండలంలోని పలు గ్రామంల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించగా 6 లీటర్ల గుడుంబా పట్టుకున్నారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం టేకులపల్లి మండలంలో పలు గ్రామాలలో దాడులు నిర్వహించగా బి.కాలనీ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తుల వద్దా నిషేధిత నాటు సారాను లభ్యమైనది. చంద్రుతండాలోని ఒక వ్యక్తి వద్ద నాటు సారాను పట్టుకున్నారు. వీరి ఇరువురి వద్ద ఆరు లీటర్ల నాటుసారని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. ఈ ముగ్గురుపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఈ దాడుల్లో రామకృష్ణ గౌడ్, గురవయ్య, వెంకటరమణ, సుమంత్ తదితరా సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ బ్యాట్మెంటన్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన కేటీపీఎస్ ప్రాంగణం

**జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు 380 ప్రవేశాలు**



**పాల్వంచ,డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేటీపీఎస్ ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ బ్యాట్మెంటన్ పోటీలు,కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్స్ ప్రభాకర్ రావు, పాలకుర్తి వెంకటేశ్వర్లు,శ్రీనివాసు మూర్తి బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాట్మెంటన్ పోటీలలో 300 పైగా క్రీడాకారులు ఎన్రోల్ చేసుకోవడం చాలా సంతోషకరమని,బ్యాట్మెంటన్ అసోసియేషన్ క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టడంపై చాలా సంతోషకరమని, గ్రామీణ స్థాయి పిల్లలను రాష్ట్రస్థాయి వరకు తీసుకువెళ్లే క్రమంలో మట్టిలో మాణిక్యాలు బయటపడతాయని తెలిపారు, పిల్లలు క్రీడల్లో పాల్గొనడం వలన ఫిట్నెస్ తో పాటు మనోధైర్యం పెరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో డివైఎస్ ఓ పరంధామ రెడ్డి,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్,ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, సెక్రటరీ రాజేందర్,ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,ఎస్ ఈ శేఖర్, బ్యాట్మెంటన్ అధ్యక్షులు ఇంటూరి రవి, సెక్రటరీ సావిత్రి మరియు కమిటీ సభ్యులు,క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన కోరం సురేందర్ ఉమా దంపతులు



**టేకులపల్లి, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:**

మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన నక్కల లక్ష్మీనారాయణ కూతురి అన్నప్రస్నా వేడుకకు, గన్యా తండా గ్రామవాసి భూక్య పకీరా కుమారుడి నిశ్చితార్థానికి కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్ ఉమా దంపతులు హాజరై నూతన వధూవరుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూక్య సర్దార్, నర్సింగ్, రవి, సుదీప్, బోసు, నాగు, దాస్రు, సతీష్, బబాప్చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి )**

హైదరాబాద్ బీహెచ్ఈఎల్, కూకట్ పల్లి లకు రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా సిపిఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిలుపుతున్న ప్రైవేటు బస్సులను తీసివేయాలని, ప్రతిరోజు ఎక్కువ మొత్తంలో ప్రయాణికులు హైదరాబాద్ ప్రయాణం చేస్తున్నారని, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికులు దగ్గర ప్రైవేట్ అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారని, విలీన మండలాలు ఐనా కూనవరం, వీ ఆర్ పురం, చింతూరు మండలాలకు భద్రాచలం నుండి ప్రయాణం చేసి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఆంధ్ర వైపు ఆర్టీసీ సర్వీసులు పెంచాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ తిరుపతి రావు పది రోజుల్లో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ సమస్యలపై, మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, డిసెంబర్ 19,ప్రజాజ్యోతి:**

తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం హైదరాబాద్ లో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి ఇల్లందు బస్ డిపోకు నూతన బస్సులను కేటాయించాలని తద్వారా నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలకు సైతం బస్సు రవాణా, కార్గో వంటి సర్వీసులను మరింత వేగవంతం చేసి, గిరిజనులకు సైతం సులభతరం రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ సౌకర్యం కల్పిస్తే ప్రజా పాలనలో ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేస్తుందని బస్సు సౌకర్యాలను ఎప్పుడు లేని విధంగా గిరిజన ప్రాంతాలకు బస్సు రవాణా కల్పిస్తే ప్రజలలో మన ప్రభుత్వం పై ఎనలేని నమ్మకం ఏర్పడుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, మహాబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మూల మధుకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు పై విద్యార్ధులకు వ్యాసరచన పోటీలు

**దమ్మపేట, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి );**

మండల పరిధిలోని గండుగుల పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఇంధన పొదుపు పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ వలీ తెలియజేశారు. ఈ పోటీలకు సంస్థ మేనేజర్ జి.మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 14 నుండి డిసెంబర్ 21వరకు ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఇంధన పొదుపు పై అవగాహన కల్పిస్తూ ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హనుమంతరావు, విజయశేఖర్ రెడ్డి, రమణాచారి, టిజిఆర్డీవో సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వంచే ఇల్లందు మున్సిపాలిటీకి ప్రశంసలు

**ఇల్లందు, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:**

కేంద్ర ప్రభుత్వంచే ఇల్లందు మున్సిపాలిటీకి ప్రశంసలు రావడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బుక్ లేట్ నందు ఇల్లందు మున్సిపాలిటీ గురించి ప్రత్యేకంగా ముద్రించిందని పేర్కొన్నారు. ఇల్లందు జనాభా సుమారు 40,000, ఎస్బి యం 2.0 (స్వచ్ఛ భారత్ మిషన్ 2.0) కింద, నగరంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి మూల వర్గీకరణ, హోమ్ కంపోస్టింగ్, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి కార్యక్రమాలు ప్రారంభించబడిందన్నారు. వ్యర్థాలను తగల బెట్టడం వంటి సమస్యలపై కూడా పట్టుదలతో పని చేయడం ప్రారంభించబడిందని పేర్కొన్నట్లు



Yellandu Municipality
BHADRADRI KOTHAGUDEM DISTRICT

Yellandu has a population of around 40,000. Under SBM 2.0, the city has initiated citizen engagement campaigns focusing on source segregation, home composting and reducing plastic usage. Efforts to tackle littering and burning of waste have also gained momentum. After receiving training from CSE, Yellandu strengthened its waste management systems by emphasising on decentralised waste processing and on implementing effective policies. These measures have enhanced the segregation and processing of solid waste, while also promoting alternatives to plastics. Revenue generation from waste processing, particularly from the segregation of dry and wet waste, has become a vital aspect of Yellandu's waste management strategy. Through community involvement and strengthened waste processing mechanisms, Yellandu has set an example for other urban local bodies striving for cleaner and greener cities.

The CSE training played a pivotal role in raising the standards of waste management operations in the city, making it more sustainable and efficient.

తెలిపారు. సీఎస్ఈ (సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్ మెంట్) శిక్షణ తర్వాత యెల్లందు తన వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను బలపరచడం ద్వారా కేంద్రీకృత వ్యర్థ ప్రాసెసింగ్, సమర్థవంతమైన విధానాలను అమలు చేయడంపై దృష్టి పెట్టిందని తెలిపారన్నారు. ఈ చర్యలు ఘన వ్యర్థాల వర్గీకరణ, ప్రాసెసింగ్ ను మెరుగుపరచడం ద్వారా ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాయని, వ్యర్థ ప్రాసెసింగ్ ద్వారా ఆదాయం సేకరణ, ముఖ్యంగా వడపోత చేయబడిన పొడి, తడి వ్యర్థాల నుంచి, ఇల్లందు వ్యర్థ నిర్వహణ వ్యూహంలో ప్రధాన భాగంగా మారిందని పేర్కొన్నారన్నారు. సమాజం భాగస్వామ్యంతో పాటు బలమైన వ్యర్థ ప్రాసెసింగ్ మెకానిజంల ద్వారా, ఇల్లందు శుభ్రంగా, హరిత నగరాల కోసం కృషి చేస్తున్న ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఒక మోడల్ గా నిలిచిందని తెలిపినట్లు పేర్కొన్నారు.

## మహిళలకు దీపాలంకరణ పోటీలు



**ఇల్లందు, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:**

సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ మహిళలు, సేవా సమితి సభ్యులకు స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో దీపాలంకరణ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు వీసం రమ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు తమ రోజువారి పనుల ఒత్తిడిల నుండి సేదతీరుట, మానసికంగా, ఆరోగ్యంగా ఉండడానికి వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవం వేడుకల్లో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవా సమితి సెక్రటరీ యల్. సులక్షణ, సింగరేణి సేవా సమితి సభ్యులు, సేవా శిక్షకులు పాల్గొన్నారు.

## జి. సి. సి ధాన్యం కొనుగోలు

### ధాన్యం పరిశీలించిన: –ఇల్లెందు మేనేజర్ సుగ్గల నరసింహారావు

**ఆళ్ళపల్లి. డిసెంబర్19. ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని మర్కోడు గ్రామ జిసిసి ధాన్యం కొనుగోలు కై ఇల్లందు జీసీసీ మేనేజర్. సుగ్గల నరసరావు. ఏఈఓ. నవీన్ ధాన్యం పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి గణేష్ కొమరం ప్రభాకర్ తాళ్ళపల్లి చిరంజీవి. కొమరం రామనర్సయ్య. తాళ్ళపల్లి శ్రీను. మర్కోడు జీసీసీ సేల్స్ మెన్ మొగలి రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ పట్ల అమిత్ షా వ్యాఖ్యలు హేయనీయం...

### కేంద్రమంత్రి పదవి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలి...సిపిఎం డిమాండ్..

**దమ్మపేట, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి );**

రాజ్యాంగాన్ని కాపాడవలసిన గౌరవప్రదమైన పదవిలో ఉండి భారత రాజ్యాంగ నిర్మాత అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల విషపూరిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిషా పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దుచేసి, కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని దమ్మపేట మండల సిపిఎం కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై ప్రమాణం చేసి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన హోంశాఖ మంత్రి అమిత్ షా కుల, మత అహంకారం తో అంబేద్కర్ ఏమైనా దేవుడా, ఆయనను పదేపదే స్మరిస్తున్నారు, దీనికి బదులుగా హిందూ మతంలోని మరే దేవుడినైనా స్మరిస్తే ఏడు జన్మలకు సరిపడా పుణ్యం లభిస్తుందని ప్రతి పక్షాలను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించి అంబేద్కర్ ను కించపరిచారని, ఇటువంటి అహంకారపూరిత వ్యాఖ్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను, భారతదేశ అభ్యున్నతికి



పాటు పడిన నాయకులను బిజెపి నేతలు ఎగతాళి చేయడం పరిపాటిగా మారిందని, ప్రజలు బిజెపి నేతల తీరును గమనిస్తూనే ఉన్నారని, సరియైన సమయం వచ్చినప్పుడు వారే బిజెపి నేతల అహంకార ధోరణికి చరమగీతం పలుకుతారని అన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తక్షణమే పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించి, హోంమంత్రి పదవి నుండి సస్పెండ్ చేసి, భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మోడి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్, మండల నాయకులు కేశవులు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీను, శోభన్ బాబు, బి.నరసారావు, పెనుబల్లి నానారావు తధితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# యాష్ ట్యాంకర్ బోల్తా క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్





**కాపాడిన రెస్క్యూ,పోలీస్ సిబ్బంది. డ్రైవర్ సేఫ్**

*జూలూరుపాడు, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)*

మండలంపరిధిలోని సీత రామ ప్రాజెక్ట్ ఆఫీస్ సమీపంలో ఖమ్మం కొత్తగూడెం ప్రధాని రహదారి పక్కన గురువారం తెల్లవారు జామున ఓ యాష్ట్యాంకర్ బోల్తాపడ్డ ఘటన జరిగింది. విషయం తెలుసుకున్న కొత్తగూడెంరెస్క్యూ సిబ్బంది. జూలూరుపా డు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో క్యాబిన్లో ఇరుక్కున్నడ్రైవర్ను బయటకు తీసేందుకు సు మారు రెండు గంటలు ప్రయత్నం చేసి డ్రైవర్నుబయటకు తీశారు. అంబులెన్స్లో కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు.

## గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

**గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి**

**సేవాలాల్ పాల్వంచ యువ సేన మండల అధ్యక్షులు గా ఇస్లావత్ విద్యసాగర్ నియామకం**

*పాల్వంచ(రూరల్),డిసెంబర్19(ప్రజా జ్యోతి):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో గుగులోత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ సేన అధ్యక్షులు బానోత్ ప్రతాప్ నాయక్ పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ యువసేన మండల అధ్యక్షులు గా విద్య సాగర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని అన్నారు ముఖ్యంగా గిరిజన రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని.అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు నునవత్ రాజానాయక్,కిషోర్ నాయక్,బానోత్ రమేష్,వీరేందర్ కుమార్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకి 5000 బోనసు హైపవర్ వేతనాలను చెల్లించాలి

**ఐఎఫ్టియు విజ్ఞప్తి**

*టేకులపల్లి,డిసెంబర్19,ప్రజాజ్యోతి:*



సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయల బోనస్ ను చెల్లించాలని ఏబీసీసీ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కు హైదరాబాదులో వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జే. సీతారామయ్య, ఎండి రాసుద్దిన్,ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి. అనురాధ,ఎం.శ్రీనివాసులతో కూడిన ప్రతినిధి వర్గం జనక్ ప్రసాద్ తో చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో అన్ని విభాగాలలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకీ 5000 రూపాయల బోనస్ ను వెంటనే చెల్లించాలి. సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలి వారు అన్నారు. ఓబి లో డ్రైవర్ల ను ఆపరేటర్లుగా గుర్తించాలి.రక్షణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలి అని అన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలి. కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి అని అన్నారు. సింగరేణిలో 2013 నుంచి అమలు చేయాలని జెబీసీసీఐ నిర్ణయించిన హైపర్ వేతనాలను కార్మికులకు వెంటనే చెల్లించాలి.లేదా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం సింగరేణిలో అమలు చేయాలి అని అన్నారు.అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్, బోనస్, సెలవులు,యూనిఫామ్,8 గంటల పని, హాస్పిటల్ తదితర సౌకర్యాలను కార్మికులకు అమలు చేయాలి. సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయాలి.సింగరేణి కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులను ,కన్వినెన్స్,ఔట్ సోర్సింగ్ వాహనాల డ్రైవర్లను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి సింగరేణిలో అమలు జరుగుతున్న వేతనాలు, సౌకర్యాలని అమలుచేయాలి. సింగరేణి వ్యాప్తంగా రైల్వే సైడింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులను అమలు చేయాలి.గనులు ఓపెన్ కాస్టుల వల్ల భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పర్మినెంటు ఉద్యోగం కల్పించాలి అన్ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఈ .రాజేందర్, నాయకులు మంగీలాల్, కర్రీ వాసు చారి ,మేకల రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

*బూర్గంపహాడ్,డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామం భాస్కర్ నగర్ కాలనీకి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు అయినటువంటి భూక్య లక్ష్మి అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు అందించాలని తనకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇల్లు ద్వారా తను నివాసం ఏర్పాటు చేసుకున్నానని,కావున వేరే ఎవరైనా నిరుపేదలను చూసి ఇవ్వగలరని కోరారు. ప్రభుత్వం నియమించిన సర్వే సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తుండగా సారపాక గ్రామం ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వే పర్యవేక్షణలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు భూక్య లక్ష్మీ తనకు తాను స్వతంత్రంగా వచ్చి తనకు ఇల్లు ఉందని నిజంగా అర్హులైనటువంటి అత్యంత నిరుపేదలకు ఇల్లు అందేలా చూడాలని కోరటం చాలా అభినందనీయమని ఆమెను ఆదర్శంగా తీసుకొని మిగతా ఇల్లు ఉన్నవారు కూడా ముందుకువచ్చి సర్వే నిర్వహిస్తున్న అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూర్గంపాడు మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణా రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, బాదావత్ నాగరాజు, దుగ్గెంపూడి జ్యోతి, గ్రామస్తులు భానోత్ సాలి, భూక్య నరసింహారావు, భానోత్ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంకప్ కు ఎంపికైన గిరిజన యువకులు

**ఇద్దరినీ అభినందించిన అధికారులు**





*జూలూరుపాడు, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి )*

ఇటీవల ప్రారంభమైన సీఎం కప్ ఆటల పోటీలకు గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు పోటీలు జరిగిన విషయం విధితమే. జూలూరుపాడు మండలం సూరారం కు చెందిన గిరిజన యువకులు కోడెం సాయి, బచ్చల బాలు అనే ఇద్దరు యువకులు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనపరిచిన కారణంగా వీరిద్దరు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడంతో ఆ గిరిజన గ్రామం ఆనందం వ్యక్తం చేస్తోంది ఎంపికైన ఇద్దరినీ జూలూరుపాడు మండల అధికారులు ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి ఎంపీ ఓ తులసీరామ్. తో పాటు నాయకులు మా మావత్ మంగీలా నాయక్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనపరిచి మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సమ్మె ఎప్పుడు ఆగేది చదువులెట్లా సాగేదీ.

**ఉపాధ్యాయులంతా సమ్మెలో... విద్యార్థులంతా క్లాసుల్లో...**



*జూలూరుపాడు,డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి )*

సర్వ శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులర్ అభ్యసిస్తున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులంతా వారి డిమాండ్ల కోసం కలెక్టరేట్ల వద్ద నిరసన తెలియజేయడంతో విద్యార్థులు క్లాస్ రూముల్లో ఖాళీగా కూర్చోవాల్సి వస్తుందని పరీక్షల కాలం కావడంతో విద్యార్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమంలో ఉంటే విద్య ఎలా సాగుతుంది అని ఆందోళన వ్యక్తం అవుతుంది.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ యాప్స్ నమ్మి ప్రజలు, యువత మోసపోవద్దు

**–సైబర్ క్రైం సీఐ జితేందర్**

*బూరంపహాడ్, డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ):*



ఆన్లైన్స్ యాప్స్ ప్రజలు, యువత మోసపోవద్దని కొత్తగూడెం సైబర్ క్రైమ్ సీఐ జితేందర్ అన్నారు. గురువారం బూర్గంపహాడ్ మండల యువత, ప్రజలకు ఆ యన పలు సూచనలు చేశారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఇటీవల కా లంలో ఆన్లైన్లో పలు యాప్లలో పెట్టుబడులు పెడుతూ డబుల్ వస్తుందనే మోసం, మాయలో పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ మోసాలు ఎన్నో జరుగుతు న్నాయని, ఇటీవల కాలంలో భద్రాచలంలో కొన్ని చిట్ఫండ్ కంపెనీలు బ్రాంచీలు కలిగిన వారే చేతులెత్తేసి మోసం చేసిన పరిస్థితి ఉందన్నారు. ఆన్లైన్ యాప్స్ డబ్బులు పెట్టిందని, ఆ యాప్ ద్వారా సైబర్ మోసాలు చాలా జరుగుతున్నాయన్నారు. ఆన్లైన్ మోసాలపై ఇప్పటికే ప్రజలు, యువతకు అవగాహన సైతం కల్పిస్తున్నా మోసపోతూనే ఉన్నారన్నారు. ఆన్లైన్ యాప్ల ద్వారా మండలంలో చాలా మంది మోసపోయారని తమకు ఇప్పటికే ఫిర్యాదులు వచ్చాయ ని గుర్తుచేశారు. మండలంలో యువత, ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, యాప్లలో డబ్బులు పెట్టుబడి పెట్టి మోసపోవద్దని సూచించారు.

# సోలార్ విద్యుత్ యూనిట్లు నెలకొల్పేలా విద్యుత్ అధికారులు చొరవ చూపాలి -ఐటీడీఏ పీవో రాహుల్





**భద్రాచలం, డిసెంబర్ 19 ప్రజాజ్యోతి:**

గిరిజన గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం పీఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేస్తూ సబ్ స్టేషన్ మూడు కిలో మీటర్ల పరిధిలో గిరిజన భూములను గుర్తించి సోలార్ విద్యుత్ యూనిట్లు నెలకొల్పేలా అధికారులు చొరవ చూపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫారెస్టు, కరెంటు, వ్యవసాయ, రెవెన్యూ, అధికారులు, ఐకేపీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ ఏరియా పరిధిలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లు అనువైన ప్రదేశాల్లో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90శాతం బ్యాంకు రుణం లభిస్తుందని, 10శాతం లబ్దిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఏడాదికి రూ.45లక్షల ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు రూ. 20లక్షలు ఖర్చులు పోను మరో రూ. 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం గురించి గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడుతుందన్నారు. సంబంధిత అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాల్లో మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాల్లో ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. అవసరమైతే భూమిని లీజుకు తీసుకుని ఏర్పాటు చేయాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించడంకోసం 2005ముందు ఉన్నవారిని గుర్తించి వారికి పోడు పట్టాలు అందించడానికి ఫారెస్టు అధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్ రాజ్ , డీటీఆర్ ఓ యఫ్ ఆర్ లక్ష్మినారాయణ, ఏపీవో పవర్ వేణు, ఏఈ మునీర్ పాషా, ఫారెస్టు, వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారులు, ఐకేపీ ఏపీఎంలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



**ఇల్లందు, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకం తీసుకొచ్చిందన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి సర్వే అధికారులు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎవరు కూడా నష్టపోకుండా సర్వే సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 76 జీవో పట్టాలతోనే కాకుండా సాదాబాయినమతో కూడా సర్వే నిర్వహించాలని కోరారు. కొంత మంది ప్రజలకు మీ వార్డు అధికారి దగ్గర మీ పేరు రాకపోతే వేరే వార్డులో అధికారి దగ్గర పేరు వచ్చినట్టయితే మీ ఇంటికి వచ్చి సర్వే నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహించేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ మురళి, 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సుధీర్, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## 2 కిలోల ఎండు గంజాయి పట్టివేత



**భద్రాచలం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి:**

పట్టణంలోని కూనవరం రోడ్లోని ఆర్టీఏ చెకో పోస్టు వద్ద వాహన తనిఖీల్లో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ సీహెచ్ శ్రీనివాస్ పట్టుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కూనవరం రోడ్ లో ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా బజాజ్ పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా అనుమానం రావడంతో వాహనాన్ని తనిఖీ చేయగా రెండు కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించి విచారించగా హైదరాబాద్ కు చెందిన అరవింద్, వేణులు గంజాయి హైదరాబాద్ కు తీసుకువెళుతున్నట్లు తెలిపారు. వీరి వద్ద బైక్ తో పాటు రెండు కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, హరీష్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్లు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 19 ప్రజాజ్యోతి:**



భద్రాచలం ఆర్టీసీ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తిరుపతిరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం ఉంటుందని, ప్రయాణీకులు తమ సమస్యలపై మాట్లాడవచ్చని సూచించారు. 9959225980కు డయల్ చేసి సమస్య వివరించాలని ప్రయాణీకులను కోరారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళుతుండగా అక్రమ అరెస్టు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 19 ప్రజాజ్యోతి:**

భద్రాచలం భూపతిరావు కాలనీలో ఇంట్లో ఉండగా భద్రాచలం పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ఆక్రమమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ ఆరోపించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా భద్రాచలం పోలీసులు ఇంటికి వచ్చి మరీ అక్రమంగా అరెస్టు చేసి స్టేషనక్కు తీసుకురావడం తగదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి, పోలీసుల జులుంతో ఉద్యమాన్ని ఆపలేరని మండిపడ్డారు. ఎన్ని అరెస్టులు జరిగినా మాలల ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరన్నారు అని అన్నారు.

## గ్రూప్-4 అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలు అందజేత

### –అభ్యర్థులకు పీవో అభినందన

**భద్రాచలం, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి ):**



మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు వస్తుంటారని వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారికి అవసరమైన పనులు సకాలంలో చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గ్రూప్– 4లో ఎంపికైన అభ్యర్థులకు సూచించారు. గురువారం ఐటీడీఏలోని తన చాంబర్ లో గ్రూప్–4 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ గా నియమితులైన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించి వారికి ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయానికి కార్యాలయ పనులు, వ్యక్తిగత పనుల నిమిత్తం గిరిజనులు, యువత వస్తుంటారని వారికి సకాలంలో పనులు చేసి మంచిపేరు తెచ్చుకోవాలని, వారితో మర్యాదగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , పరిపాలనాధికారి సున్నం రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు బండారు సాయిచంద్, దారావత్ పవన్ కల్యాణ్, శీలం భావన, టి.సూపర్ సజీవన్, అనితకుమారిలు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ లను ఆక్రమించిన నిర్మాణాలను తొలగించాలి

### –ఐటీడీఏ పీవోకు బీఏఎస్ ఫిర్యాదు

**భద్రాచలం, డిసెంబర్ 19 )ప్రజాజ్యోతి ):**



భద్రాచలం పట్టణంలోని గిరిజన బాలికల డిగ్రీ హాస్టల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా పుట్ పాత్ లు ఆక్రమించి బడ్డీకొట్లు ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను తొలగించాలని భద్రాచలం ఆదివాసీ సమితి(బీఏఎస్) ఆధ్వర్యంలో గురువారం ఐటీడీఏ పీవో రాహుల్ ను కలిసి ఫిర్యాదు చేశారు. సాయంత్రం సమయాల్లో కొందరు ఆకతాయిలు అక్కడకు చేరుకుని మద్యం సేవించి, సిగరెట్లు కాలుస్తూ గిరిజన బాలికలు, విద్యార్థినులపై ఈవ్ టీజింగ్ కు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అక్కడ అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వ్యాపారం సాగిస్తున్న బడ్డీకొట్లను తొలగించాలని, పాతమార్కెట్ ప్రాంతంలో పుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారని వాటికి కూడా తొలగించాలని ఫిర్యాదు చేశారు. దీనికి పీవో స్పందించి వాటిని తొలగించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు బీఏఎస్ బాధ్యులు తెలిపారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకి బహుమతి ప్రధానం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి )**

డిసెంబర్ 16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ సెంటర్లో నిర్వహించిన సీఎం కప్ 2024 జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన భద్రాద్రి జిల్లా క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి బుధవారం రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు ఇచ్చి గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 2024లో స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అయ్యారని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు క్రీడాకారుల పాల్గొన్నారు.



# వాడవాడలా సీపీఐ శతవసంతాలు పండుగ జరుపుకుందాం

**రాజ్యాంగ నిర్మాణత అంబేద్కర్‌ను అవమానించిన హోంశాఖమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి**

**స్థానిక సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి**

**అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలి – సీపీఐ జిల్లా కార్యదర్శి స్కె సాబీర్ పాషా**

**డిసెంబర్ 26న పాల్వంచలో జరిగే సీపీఐ శతవసంతాలు ప్రదర్శన జయప్రదం చేయండి**




*పాల్వంచ, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):*

వాడవాడలా సీపీఐ శతవసంతాలు పండుగ జరుపుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి స్కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్రరాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల, పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, డిసెంబర్ 26న ప్రతి ఇంటి పై ఎర్రజెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్రజెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. క్షేతరంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీఐ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతి పంచాయతీలో సీపీఐ ప్రాతినిధ్యం ఉండేవిధంగా ఇప్పటి నుంచి ప్రణాళికలు రూపందించుకోవాలిని తెలిపారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో అర్హులైన పేదలకు మంజూరయ్యేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకుని జరుగుతున్న సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు, పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత, ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కలిగి ఉండాలని పరితపించిన డ్రబాబా సాహెబ్ అంబేద్కర్ పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఏ రాజ్యాంగం మీద అయితే ప్రమాణం చేసి, ఏ రాజ్యాంగం వలన పదవి అనిపిస్తున్నాడు ఆ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగరపు శ్రీనివాసరావు, ఎండి అస్లాం, నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, వర్క అజిత్, వై వెంకట్రామయ్య, మడుపు ఉపేంద్ర చారి, మన్నెం వెంకన్న, స్కె రెహమాన్, వల్లపు యాకయ్య, నాగమల్ల సత్యనారాయణ, కరీం, జకరయ్య, సత్యనారయణ, వైఎస్ గిరి, మాజీ సర్పంచులు భూక్యా విజయ్, హరి, సపావట్ వెంకటరమణ, వగెల పద్మ, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, బిక్కు లాల్, వేములపల్లి శ్రీను, చంచలపురి శీను, కోడి నాగేశ్వరరావు, కొత్త సురేష్, బాణోత్ రంజిత్, సాయిలు శ్రీను, ఎర్రగడ్డ ప్రభాకర్, ఉప్పుశెట్టి రాకేష్, శ్రీనివాసరావు, వెంకన్న, రేగు కృష్ణమూర్తి, రాము, కృష్ణ, ఆదినారాయణ, గురుమూర్తి, చంద్రశేఖర్, సుంకర రంగారావు, స్కె కసీం, విజయ్ కుమార్, సంఘమిత్ర, కమటమేశ్వరమ్మ, వాడే లక్ష్మి, మేరమ్మ, స్కె లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డంపర్ బోల్తా పడడంతో ప్రమాదవశాత్తు మరణించిన మూల్చంద్

*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 19, (ప్రజాజ్యోతి):*

మణుగూరు పి.కే ఓ.సి.పి–2 లో మొదటి షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న మూల్చంద్ (60) డంపర్ ఆపరేటర్, 100 డంపర్ బోల్తా పడడంతో ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. వారు ఈ మధ్యనే జీ.కే.ఓ.సి.పి నుండి డిప్యూటేషన్ మీద పీ.కే.ఓ.సి.పి–2 మణుగూరుకు వెళ్లడం జరిగింది. వారికి భార్య నలుగురు పిల్లలు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వారి పార్థివదేహాన్ని మణుగూరు నుండి చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ లో వారి నివాసంకు తీసుకురావడం జరిగింది. విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జీ.కే.ఓ.సి.పి, అధికారులు శ్రీ రమేష్ పి.ఓ, మురళి మేనేజర్, రాందాస్ ఎస్.ఓ, ఖలీల్. అవినాష్, సంఘమిత్ర సంక్షేమ అధికారి, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కె గౌస్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, విప్లవరెడ్డి రమాకాంత్, టి.రమేష్, జి.పరశురాం, బత్తుల శ్రీనివాస్, రామ్ సింగ్, కె.వీరావు, రాజు, దుర్గాసింగ్, రాంబాబు, కాసర్ల సమ్మయ్య, నాయిమ హేష్, అక్బర్, గుతుల నవీన్, కరీం, వారి నివాసంకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ జరిగిన సంఘటనపై డైరెక్టర్లతో మాట్లాడడం జరిగింది. మూల్చంద్ ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా తరపున తెలియజేశారు. వారికి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ ని త్వరగా వచ్చే విధంగా చూడాలని అధికారులను కోరారు.

# కేటీఆర్ పై కేసు నమోదు హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి...)

రేవంత్ రెడ్డి సర్కార్ ఆటవిక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారంతో అయన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విజ్ఞులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు, వెంటనే ఆయనతో పాటు బిఆర్ఎస్ నేతలపై పెట్టిన తప్పుడు కేసులు విరమించుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు పార్టీ నేతలు కార్యకర్తలు విశ్రమించబోరనీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యవాదులు ఇటువంటి అప్రజాస్వామిక విధానాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**సిఐటియు మండల కార్యదర్శి నిమ్మల మధు**



*ములకలపల్లి, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:*

అరెస్టులతో ఉద్యామాలను ఆపలేరని సిఐటియు మండల కార్యదర్శి నిమ్మల మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామ పంచాయితీ కార్మికుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 17న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి అనుమతిని నిరాకరించడం పట్ల కార్మికులు ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ధర్నాలో పాల్గొనకుండా అనేకమంది కార్మికులను అరెస్టులు చేసి నిర్బంధించి, భయభ్రాంతులకు గురి చేసేలా కేసులు నమోదు చేసారాన్నారు. కార్మికుల పై పెట్టిన అక్రమ కేసులను బేసరత్తుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమాలను పోలీసుల బెదిరింపుల తో అణిచివేయాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్బంధాలకు, బెదిరింపులకు కార్మికులు భయపడేది లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కారంపూడి సాయి రత్న, కోశాధికారి వరాక రుక్మధరావు, మేకల రమేష్, సత్యనారాయణ, కొర్సా వెంకటేశ్, కుంజా నాగేష్, కడియం సందీప్, తదితరులు పాల్గొన్నారు

# హరితహారం మొక్కలు అగ్గి పాలు






*ములకలపల్లి, డిసెంబర్ 19, ప్రజాజ్యోతి:*

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన, పచ్చని మొక్కలు అగ్గిపాలు అవుతున్నాయి. మండలంలోని తాళ్లపాయ పంచాయితీ పరిధిలో ములకలపల్లి మంగలిగుట్ట రహదారి వెంట 2020 – 2021 ఆర్థిక సంవత్సరం లో ఏవిన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటారు. రింగిరెడ్డిపల్లి స్మశానవాటిక సమీపంలోని సుమారు 25 మొక్కలు బుధవారం రాత్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎంపిడిఓ రేవతి, ఎంపిఓ లక్ష్మయ్య, ఎపిఓ హుస్సేన్, పంచాయితీ కార్యదర్శి మాధురి సంఘటన స్థలానికి వెళ్లి కాలిపోయిన మొక్కలను పరిశీలించారు. సంఘటనపై విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇదిలావుండగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారా, లేక ఎవరైనా కావాలనే మొక్కలను తగలబెట్టారా అనేది తెలియాల్సి ఉంది.